23న ఐటిఐలో ప్రవేశాలకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ప్రభుత్వ ఐటిఐలో చేరబోయే విద్యార్థులకు ఈ నెల 23న రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎల్ఆర్ఆర్.కృష్ణన్ తెలిపారు. సోమవారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. మొదట విడత కౌన్సిలింగ్ అనంతరం మిగిలిన సీట్ల భర్తీకి రెండో విడత ప్రవేశం కోసం అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్టు పేర్కొన్నారు. ప్రభుత్వ ఐటిఐలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, సివిల్ ట్రేడ్స్‌లో ఖాళీలు ఉన్నాయన్నారు. అభ్యర్థులు 20 తేదీ సాయంత్రం 5 గంటల్లోపు iti.ap.gov.in వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆ ప్రింట్ కాపీతో పాటు, ఒరిజినల్ సర్టిఫికెట్స్, టికెట్స్ యొక్క నకలు, పాస్ పోర్ట్ సైజు ఫోటోతో ప్రభుత్వ ఐటిఐలో వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు.

రైతులకు సాగునీటి కష్టాలు

- ఆదిలోనే ఖరీఫ్‌కు అందని నీరు
- అధ్వానంగా కాలువలు
- పేరుకుపోయిన గుర్రపు డెక్క

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

సాగునీరు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని పిఠాపురం మాజీ ఎంఎల్ఎ, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎస్‌విఎస్ఎన్.వర్మ ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో రైతుల పరిస్థితి అయోమయంగా మారిందని విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో స్వయానా అధికార పార్టీ నేతలే ఇలా ఆందోళన వ్యక్తం చేయడం చర్చనీయాంశంగా మారింది. ఆయన సోమవారం టిడిపి నేతలు, ప్రజాప్రతినిధులతో కలిసి పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని కాలువలను పరిశీలించారు. జగ్గంపేట నియోజకవర్గంలో పరిధిలో ఉన్న ఏలేరు కాలువ పనులు ఇంకా మొదలు పెట్టక పోవడం వల్ల సాగునీటి ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

ఖరీఫ్ సీజన్ మొదలైనప్పటికీ కాలువల ద్వారా సాగునీరు పూర్తి స్థాయిలో అందటం లేదు. ఏలేరు ఆధునీకరణ లేకపోవడం, కాలువ పనులు సక్రమంగా నిర్వహించకపోవడం తదితర కారణాల వల్ల రైతులకు ప్రతి సంవత్సరం కష్టాలు తప్పడం లేదు. ఖరీఫ్ సీజన్ ఆరంభంలోనే నీటి కష్టాలు వెంటాడుతున్న నేపథ్యంలో తాము పంటలను ఏ విధంగా పండించాలంటూ పలువురు రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకపక్క వర్షాలు కురవక, మరోవైపు ఏలేరులో సరిపడా సాగునీరు స్టోరేజ్ లేకపోవడం తదితర కారణాలతో ప్రస్తుతం నారుమళ్లకు సైతం నీరందని పరిస్థితి ఏర్పడింది. దీంతో రైతులు సాగునీటి కష్టాలు ఈ ఏడాది మరింత రెట్టింపు అయ్యాయి.

పేరుకుపోయిన పూడిక

కాకినాడ జిల్లాలో గోదావరి కాలువ ద్వారా సుమారు 1.20 లక్షల ఎకరాలు, ఏలేరు ద్వారా సుమారు 50 వేల ఎకరాలు, పంపా ద్వారా 7,800 ఎకరాలు, తాండవ ద్వారా 10 వేల ఎకరాలు, పుష్కర కాలువ ద్వారా 5,400 ఎకరాలు, సుబ్బారెడ్డి సాగర్ ద్వారా 4,900 ఎకరాలు, బోర్లు, ట్యాంకుల ద్వారా 30 వేల ఎకరాల్లో వరి సాగు జరుగుతుంది. పలు కాలువల్లో గుర్రపు డెక్క, పూడిక, తూడు విపరీతంగా పెరిగిపోయింది. దీంతో సాగునీరు పూర్తిస్థాయిలో అందడం లేదు. ఏలేరు ప్రధాన కాలువలతో బాటు, పిబిసి, గోదావరి కలువల్లో సైతం భారీగా పూడిక ఉంది.

నత్తనడకన పనులు

కాలువల్లో పూడికతీత క్లోజర్ పనులు ప్రస్తుతం నత్తనడకన సాగుతున్నాయి. పిబిసి పరిధిలోని పిఠాపురం మండలం చిత్రాడ, యు.కొత్తపల్లి మండలం ఇసుకపల్లి, నాగులాపల్లి, యండపల్లి, గొల్లప్రోలు, మండల పరిధిలో మల్లవరం, ఎ.విజయనగరంలో రూ.2.55 కోట్లతో 73 పనులు మంజూరయ్యాయి. ఇప్పటి వరకు 53 పనులు పూర్తయ్యాయని అధికారులు చెబుతున్నా చాలా చోట్ల నత్తనడకన సాగుతున్నాయని రైతులు అంటున్నారు. జూన్ 15 నుంచి ప్రారంభం అవగా హడావుడిగా తూతూమంత్రంగా పనులు సాగుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏలేరు డివిజన్ పరిధిలో రౌతులపూడి, తుని, శంఖవరం, ఏలేశ్వరం, జగ్గంపేట, కిర్లంపూడి పెద్దాపురం, పిఠాపురం, సామర్లకోట, కాకినాడ రూరల్‌లో కొంత, యు.కొత్తపల్లి, తొండంగి, గొల్లప్రోలు మండలాల్లో రూ.11.31 కోట్ల విలువైన 299 పనులు మంజూరయ్యాయి. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ పేరుతో జరుగుతున్న ఈ పనుల్లో కూడా పురోగతి కనిపించడం లేదని రైతులు చెబుతున్నారు. 240 మేజర్, మీడియం పనులు కాగా 50 మైనర్ ఇరిగేషన్ వర్కులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. అయితే ఇప్పటి వరకు 50 శాతం పనులు కూడా పూర్తి కాలేదు. ప్రస్తుతం గుర్రపు డెక్క, తూటికాడ పనులతో పాటు షట్టర్ మరమ్మతులు చేస్తున్నారు. దీంతో కాలువల ద్వారా ప్రస్తుతం నారుమళ్లకు సైతం నీరందని పరిస్థితి ఏర్పడింది. ఏలేరు ద్వారా విడతల వారీగా 1400 క్యూసెక్కుల నీటిని రెండు రోజుల నుంచి విడుదల చేసినప్పటికీ శివారు ఆయకట్టు వరకు నీరు చేరడం లేదు.

పిఠాపురంలో అధ్వానంగా మారిన కాలువలను పరిశీలిస్తున్న టిడిపి నేత వర్మ

సాగునీరు అందించాలి

శివారు ఆయకట్టు కావడంతో పిఠాపురం నియోజకవర్గ పరిధిలో ఉన్న రైతులకు సాగునీరు అందడం లేదు. ప్రస్తుతం నారుమళ్లు పూర్తి కావాల్సి ఉన్నా నేటికీ నారులు సిద్ధం చేయలేదు. కాలువల్లో పూడిక పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలి. అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలి

- మలిరెడ్డి పల్లపురాజు, రైతు, పిఠాపురం మండలం

సమావేశంలో మాట్లాడుతున్న కమిషన్ ఛైర్పర్సన్ శైలజ

వేధింపుల కేసులో ఉద్యోగుల తొలగింపు

మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ శైలజ

ప్రజాశక్తి-కాకినాడ

రంగరాయ వైద్య కళాశాలలో లైంగిక వేధింపులకు పాల్పడిన నలుగురు లాబ్ సిబ్బందిని ఉద్యోగాల నుంచి తొలగించాలని ప్రభుత్వానికి సూచిస్తున్నామని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ తెలిపారు. సోమవారం ఆమె కళాశాలను సందర్శించారు. బాధిత విద్యార్థినులతో మాట్లాడారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఇంటర్నల్ కంప్లయింట్స్ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. అనంతరం ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. విద్యార్థినులపై వేధింపులపైట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. చదువుకునేందుకు దూర ప్రాంతాల నుంచి వచ్చిన పేద కుటుంబాల బాలికలు లైంగికంగా వేధింపులకు లోనై, మానసికంగా క్షోభకు గురికావడం బాధాకరమన్నారు. నిందితులు నలుగురిని ప్రిన్సిపల్ సస్పెండ్ చేసారని, వీరిపై పోలీస్ స్టేషన్లలో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, రిమాండ్‌కు పంపించారని తెలిపారు. బాధిత విద్యార్థినుల్లో మైనర్లు కూడా ఉన్నందున పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేశారన్నారు. దోషులు నలుగురిని ఉద్యోగాల నుండి తొలిగించాలని మహిళా కమిషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరనుందని తెలిపారు. జెసి రాహుల్ మీనా, ఎఎస్‌పి దేవరాజ్ పాటిల్, ఆర్ఎంసి ప్రిన్సిపల్ ఎ.విష్ణువర్ధన్, ఐసిడిఎస్ పీడీ సిహెచ్ఎస్‌కె.దుర్గాదేవి, జిజిహెచ్ సూపరిం టెండెంట్ ఎస్.లావణ్యకుమారి, ఎఒ శ్రీధర్ పాల్గొన్నారు.

అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

ప్రజాశక్తి-కాకినాడ

ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా వివిధ సమస్యలపై ప్రజల నుంచి అందిన అర్జీలపై సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలను త్వరితగతిన అందించాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద హాల్లో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జెసి రాహుల్ మీనా, డిఆర్ఒ జె.వెంకటరావు, ట్రైనీ కలెక్టర్ జె.మనీషా, హౌసింగ్ పీడీ ఎన్‌వివి.సత్యనారాయణ, సిపిఒ పి.త్రినాథ్, బిసి కార్పొరేషన్ ఈడి ఎ.శ్రీనివాసరావులతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అర్జీలపై సత్వర పరిష్కారం అందించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానంగా రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, ఆక్రమణల తొలగింపు, ఉపాధి కల్పన, తల్లికి వందనం, భూములు ఆన్ లైన్, సదరం సర్టిఫికెట్ల జారీ తదితర వ్యక్తిగత సమస్యలతో పాటు, ఆయా ఆవాసాల్లో ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై ప్రజల నుండి 642 అర్జీలు అందాయి.

అర్జీలను స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా

లెక్చరర్ల పోస్టుల పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి-కాకినాడ

ఎపిపిఎస్‌సి ఆధ్వర్యాన ఈ నెల 15 నుండి 23 వరకూ నిర్వహించనున్న పిఎల్, జెఎల్, డిఎల్ పోస్టుల పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహిచేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని డిఆర్ఒ జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో పరీక్షల నిర్వహణపై పలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. పాలిటెక్నిక్, జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్ పోస్టులకు పరీక్షలు ఈ నెల 15 నుంచి 23వ తేదీ వరకు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి 5 గంటల వరకు రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులతో పాటు మొబైల్ ఫోన్ ఇతర ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోరని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎపిపిఎస్‌సి సెక్షన్ అధికారులు టి.వెంకటరమణ, ఎస్.ప్రతాప్, జిల్లా ప్రజా రవాణాధికారి ఎం.శ్రీనివాసు, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ ఎం.జగన్నాథం పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం ప్రచార జాతా కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును, విద్యుత్ సర్దుబాటు ఛార్జీల పెంపుదలను వ్యతిరేకిస్తూ సిపిఎం చేపట్టిన ప్రచార జాతా కరపత్రాన్ని సోమవారం ఆవిష్కరించారు. స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నీలపాల సూరిబాబు ఆధ్వర్యంలో ఈ ఆవిష్కరణ జరిగింది. అనంతరం సూరిబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అండదండలతో అదానీ విద్యుత్ పేరుతో ప్రజల సొమ్మును దోచుకునేందుకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రజల అనుమతి లేకుండానే ఈ మీటర్లను ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం మనం విద్యుత్తు వినియోగించిన తర్వాత బిల్లు చెల్లిస్తున్నామని, దీనివల్ల డబ్బు కట్టిన తర్వాతే మనకు విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తే ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రొంగల వీర్రాజు, సుబ్బలక్ష్మి, దారపురెడ్డి కృష్ణ, నెక్కల నరసింహమూర్తి, కూనిరెడ్డి అప్పన్న, గూనూరు వెంకట రమణ, డి.క్రాంతి కుమార్, చల్లా విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

సమ్మె జయప్రదం చేసిన కార్మికులకు అభినందన

ప్రజాశక్తి-కాకినాడ

ఈ నెల 9న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసిన కార్మిక వర్గానికి కేంద్ర కార్మిక సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ అధ్యక్షతన కచేరిపేట సిఐటియు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో పలువురు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడారు. బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పట్ల కార్మికులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో ధరలకు అనుగుణంగా ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా రూ.26 వేలు కనీస వేతనం అమలు కోసం చేసే పోరాటాలకు కార్మికులు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. సమ్మె సందర్భంగా జరిగిన పొరపాట్లను సరి చేసుకుంటూ కేంద్ర కార్మిక సంఘాల ఐక్య పోరాటాలు కార్మికుల ప్రయోజనాల కోసం కొనసాగిస్తామని తెలిపారు. రాష్ట్రంలో పెంచిన పని గంటలను తక్షణమే ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దువ్వా శేషబాబ్జి, చెక్కల రాజ్‌కుమార్, కోశాధికారి మలకా రమణ, ఐఎన్‌టియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరి రాజు, ఎఐసిసిటియు రాష్ట్ర నాయకులు గొడుగు సత్యనారాయణ, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యూనియన్ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాద్

కేసుల పరిష్కారంపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - పెద్దాపురం

మధ్యవర్తిత్వంతో సత్వర కేసుల పరిష్కారంపై నిర్వహిస్తున్న అవగాహన వారోత్సవంలో భాగంగా సోమవారం పెద్దాపురంలో వన్ కె వాక్, బైక్ ర్యాలీ నిర్వహించారు. 7వ అదనపు జిల్లా జడ్జి జి.చంద్రమౌళీశ్వరి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎల్.దేవి రత్నకుమారి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తటవర్తి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో స్థానిక కోర్టు కాంప్లెక్స్ వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ మున్సిపల్ సెంటర్, దర్గా సెంటర్, మెయిన్ రోడ్డు మీదుగా సాగింది. ఈ సందర్భంగా 7వ అదనపు జిల్లా జడ్జి జి.చంద్రమౌళీశ్వరి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవి రత్నకుమారి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ అన్ని సివిల్ కేసులు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు ఈ మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. ప్రజలు ఈ మధ్యవర్తిత్వంపై అవగాహన పెంచుకోవాలన్నారు. దీనివల్ల సంవత్సరాల తరబడి కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులు ఇరువర్గాల మధ్య గౌరవప్రదంగా పరిష్కారమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ జయశంకర్, ఎస్ఐ వి.మౌనిక, న్యాయవాదులు ఎవి.జనార్ధనం, దేవేంద్ర కుమార్ జైన్, టి.నూకరాజు, మడికి రాంబాబు, ఎ.ప్రభూజీ, ఎస్‌కె.వల్లిబాబు, ఎస్.విశాలాక్షి, ప్యానల్ లాయర్లు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న న్యాయమూర్తులు, సిబ్బంది, న్యాయవాదులు

మంచినీటి చెరువు కలుషితం

ప్రజాశక్తి -కరప

కరపలోని సమగ్ర సురక్షిత మంచినీటి చెరువు కలుపు నివారణ మందు కలవడంతో కలుషితమై చెరువులో ఉన్న చేపలు చనిపోతున్నాయి. అంతేకాక ఆ నీరు గ్రామాల్లోని కుళాయిల ద్వారా సరఫరా జరగడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. నాలుగు రోజుల క్రితం చెరువు చుట్టూ గడ్డి మందు కొట్టారు. ఆ మందు చెరువులో పడి చేపలు చనిపోయాయని స్థానికులు చెప్తున్నారు. ఆదివారం చేపలు చనిపోయి పైకి తేలడంతో ఇది చూసిన స్థానికులు భయపడుతున్నారు. చెరువులోని చనిపోయిన పెద్ద చేపలను గుట్టుచప్పుడు కాకుండా తీసివేశారు. ఈ నీరు తాగితే ప్రమాదమని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని వాపోతున్నారు. చెరువులో ఉన్న చేపలను పట్టుకుని సొమ్ములు చేసుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

గడ్డి మందు ప్రభావంతో చనిపోయిన చేపలు

సాగునీటి కోసం ఇరిగేషన్ ఎస్ఇ నిలదీత

ప్రజాశక్తి- తాళ్లరేవు

మండలంలో సాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు కోరిన మేరకు ఇరిగేషన్ సూపరింటెండెంట్ కె.గోపీనాథ్ సోమవారం మండలంలో పర్యటించారు. స్థానిక ఇరిగేషన్ కార్యాలయం వద్ద సాగునీటి సమస్యను పరిష్కరించాలని రైతులు గోపీనాథ్‌ను నిలదీశారు. దీనిపై ఎస్ఇ గోపీనాథ్ మాట్లాడారు. పైనున్న ఆయకట్టు ఆలమూరు, కూళ్ల, కపిలేశ్వరం లాకుల వద్ద నుంచి చిన్న ఆయకట్టు ప్రాంతాలన్నీ రెగ్యులేట్ చేశామని, 24 గంటల్లో మండలంలోని శివారు ప్రాంతాలకు పూర్తిస్థాయిలో సాగునీరు సరఫరా చేస్తామని తెలిపారు. అల్లూరి రామకృష్ణంరాజు, కోరంగి, పి.మల్లవరం నీటి సంఘాల నాయకులు సాయిరాజు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇరిగేషన్ ఎస్ఇని నిలదీస్తున్న రైతులు

దళితుల భూములకు పాస్ పుస్తకాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-ఏలేశ్వరం

తమ సాగులో ఉన్న భూములకు వెంటనే పాస్ పుస్తకాలు ఇవ్వాలని తూర్పు లక్ష్మీపురం గ్రామానికి చెందిన దళితులు సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు మాట్లాడుతూ 2005లో అప్పటి ప్రభుత్వం ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా 40 ఎకరాల భూమిని కొనుగోలు చేసి 56 మంది దళిత మహిళలకు పంపిణీ చేశారన్నారు. రెండు దశాబ్దాలు పూర్తయినా ఇప్పటికీ లబ్ధిదారులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వకపోవడంతో ప్రభుత్వ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే దళిత మహిళలకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దారు కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సగరపు సుబ్బయ్య, బత్తిన మేరీ, దార మేరీ, తురాల అప్పలరాజు, గారా సత్యవతి, రాయి పాప, గడ్డం మన్నెమ్మ, వంగలపూడి సరస్వతి ఆధ్వర్యంలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

సీనియర్ కౌన్సిలర్ పితాని మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట మున్సిపాలిటీ 22వ వార్డు కౌన్సిలర్ పితాని కృష్ణ (55) ఆదివారం రాత్రి మృతి చెందారు. సామర్లకోట మున్సిపాలిటీలో మూడుసార్లు కౌన్సెలర్‌గా గెలుపొంది ప్రస్తుతం 22వ వార్డు కౌన్సిలర్‌గా పితాని కొనసాగుతున్నారు. రెండుసార్లు కాంగ్రెస్ తరపున ప్రస్తుతం వైసిపి తరపున గెలుపొందారు. ఆయన ఆరోగ్య సమస్యతో బాధ పడుతూ పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప సహకారంతో కొద్దికాలం క్రితం ఆపరేషన్ చేయించుకున్నారు. ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో ఆయన మృతి చెందారు. ఆయన మృతదేహానికి ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, టిడిపి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. నివాళు లర్పించిన వారిలో బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, బలుసు వాసు, వల్లూరి దొరబాబు, నిమ్మకాయల కిరణ్ ఉన్నారు.

వైఎస్.జగన్ భద్రతను వదిలేసిన ప్రభుత్వం

ప్రజాశక్తి-కోటనందూరు

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భద్రతను కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందని వైసిపి జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. సోమవారం కోటనందూరులో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా దాడిశెట్టి రాజా మాట్లాడుతూ జగన్ ప్రజల్లోకి వస్తుంటే ప్రజలు జగన్ వద్దకు రాకుండా వందలాదిమంది పోలీసులను అడ్డంపెట్టి ప్రజలు జగన్ వద్దకు రాకుండా అడ్డగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో తిరోగమనం వైపు నడుస్తోందన్నారు. రాష్ట్రంలో పూర్తిగా అభివృద్ధి సంక్షేమం అడుగంటిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏడాది గడుస్తున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన ఒక హామీ కూడా అమలు చేయలేకపోయిందన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువతను, ఉచిత బస్సు సౌకర్యం అనుకుంటా మహిళలను, ఉచిత గ్యాస్ సిలిండర్లను, ఇవ్వకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో లగుడు శ్రీనివాస్, లాలం బాబ్జి, గర్సింగు దొరబాబు, బండి నాని బాబు, జిగటాల వీరబాబు, చింతకాయల చినబాబు, వెలగ వెంకటకృష్ణాజీ, గొర్ల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సీట్లు కేటాయించని పాఠశాలలపై చర్యలకు వినతి

ప్రజాశక్తి - పెద్దాపురం

విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా 25 శాతం సీట్లు కేటాయించాల్సి ఉండగా శ్రీప్రకాష్ సినర్జీ స్కూల్ దీన్ని పాటించడం లేదని సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ఆర్‌డిఒ శ్రీరమణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక శ్రీప్రకాష్ సినర్జీ స్కూల్‌కు 9 మంది విద్యార్థులకు ప్రభుత్వం సీట్లు కేటాయిస్తే ఒక్కరికి కూడా ఆ పాఠశాల సీటు ఇవ్వలేదన్నారు. మండల పరిధిలోని అన్ని పాఠశాలలూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం సీట్లు కేటాయిస్తే శ్రీప్రకాష్ స్కూల్ మాత్రం సీట్లు కేటాయించడం లేదన్నారు. తల్లిదండ్రుల ఆదాయ సర్టిఫికెట్లు తీసుకురావాలని కొంతమందికి, పాఠశాల దూరంగా ఉందని కొంతమందికి నిరాకరిస్తున్నారని, దీనిపై విద్యాశాఖ అధికారులు స్పందించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దారపురెడ్డి క్రాంతికుమార్, కె.అప్పన్న, నరసింహమూర్తి, దారపురెడ్డికృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న నాయకులు పూర్వ విద్యార్థులు

సిబిఎం హైస్కూల్ రికార్డులను పరిరక్షించాలి

ప్రజాశక్తి - సామర్లకోట

150 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర గల సిబిఎం సెంటినరీ హైస్కూల్లో వేలాదిమంది విద్యార్థులకు చెందిన స్కూల్ రికార్డులను భద్రపరచాలని సామర్లకోట బాప్టిస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ నాయకులు, హైస్కూల్ పూర్వ విద్యార్థులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మూతపడిన సిబిఎం హైస్కూల్ వద్ద వారు నిరసన వ్యక్తం చేశారు. ఇటీవల స్కూల్‌లోకి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి బీరువాలు పగలగొట్టి విలువైన విద్యార్థుల స్కూల్ రికార్డులను ధ్వంసం చేశారన్నారు. హైస్కూల్‌ను తిరిగి తెరిపించి పూర్వవైభం కల్పించేలా పూర్వ విద్యార్థులు సంఘటితంగా కృషి చేస్తామన్నారు. అప్పటివరకు ప్రభుత్వం స్కూల్ భవనానికి రికార్డులకు రక్షణ కల్పించాలని వారూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాప్టిస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ అధ్యక్షులు బి.ఇశ్రాయిల్, కార్యదర్శి చంద్రపాల్, గౌరవ అధ్యక్షురాలు ఈలి షారోన్ సువార్త రాజు, జి.డేవిడ్ రాజు, పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

కోడి పందేల శిబిరాలపై దాడులు

ప్రజాశక్తి - గోపాలపురం

దొండపూడి, వెంకటాయపాలెం గ్రామాల్లో కోడిపందేల శిబిరాలపై దాడులు చేసి 20 మందిని అరెస్టు చేశామని ఎస్ఐ పి.మనోహర్ తెలిపారు. సిఐ బిఎన్.నాయక్ పర్యవేక్షణలో వెంకటాయపాలెం గ్రామ శివారు పామాయిల్ తోటలో దాడుల చేసి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి నుంచి రూ.3,800 నగదు, 2 కోడి పుంజులు, 2 కత్తులు సీజ్ చేశామన్నారు. దొండపూడి గ్రామంలో కోడి పందేలు నిర్వహిస్తున్న 12 మందిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.8,020 నగదును, 2 కోడి పుంజులు, 2 కత్తులు సీజ్ చేశామని తెలిపారు. రెండు చోట్ల మొత్తం 20 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

పేకాడుతున్న పలువురి అరెస్ట్

ప్రజాశక్తి-గోకవరం, జగ్గంపేట

పేకాట ఆడుతున్న 10 మందిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 3గంటల సమయంలో కృష్ణుని పాలెం పంచాయతీ వెంకటాపురం గ్రామం శివారు చిలక్కొండ వద్ద పేకాట శిబిరంపై దాడి చేశామన్నారు. పది మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి నుంచి రూ.7వేల నగదు, ఆరు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

జగ్గంపేట మండలంలోని జె.కొత్తూరు శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఎస్ఐ రఘునాథ్ రావు, సిబ్బందితో కలిసి సోమవారం దాడి చేసి నలుగురిని అరెస్ట్ చేసినట్టు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.11,300 స్వాధీనం చేసుకున్నారు.

ట్రాక్‌పై గుర్తు తెలియని మృతదేహం

ప్రజాశక్తి- కొవ్వూరు

చాగల్లు రైల్వే స్టేషన్ నుంచి నిడదవోలు ఆర్ఎస్ మధ్య సోమవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించామని రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 25 నుంచి 30 ఏళ్ల మధ్య ఉంటుందన్నారు. రైలు నుంచి జారి పడినట్లు మృతి చెందినట్లు భావిస్తున్నామన్నారు. మృతుడు కుడి చేతిపై నెమలి పింఛం పచ్చబొట్టు ఉందన్నారు. మృతదేహాన్ని నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉంచామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని నిడదవోలు ఆర్‌పి హెచ్‌సి డి.శ్రీనివాసరావు తెలిపారు వివరాలకు 9490617090, 9948010061 నెంబర్లను సంప్రదించాలన్నారు.

తునిలో పట్టపగలు భారీ చోరీ

ప్రజాశక్తి-తుని

తుని పట్టణంలో సోమవారం పట్టపగలు భారీ చోరీ చోటు చేసుకుంది. కోమాకుల వారి వీధిలో నక్కా లోకేష్ ఇంట్లో ఇంటి తాళాలు పగలగొట్టి రూ. పది లక్షల విలువైన బంగారం, రూ.4 వేల నగదు దొంగలు ఎత్తుకెళ్ళారని బాధితులు తుని పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి క్లూస్ టీమ్ సహకారంతో ఆధారాలు సేకరిస్తున్నారు. పూర్తిస్థాయిలో కేసు దర్యాప్తు చేస్తున్నామని పట్టణ సిఐ ఎం.గీతా రామకృష్ణ తెలిపారు.

వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి

ప్రజాశక్తి- తాళ్లరేవు

కోరంగి పంచాయతీ బొడ్డు చిన వెంకటాయపాలెం గ్రామానికి చెందిన సంగాడి సూరిబాబు (40) వేటకు వెళ్లి మృతి చెందినట్లు కోరంగి ఎస్ఐ. సత్యనారాయణ తెలిపారు. మృతుడు సూరిబాబుతో కలిసి మరో అయిదుగురు ఫైబర్ బోటులో 13వ తేదీ రాత్రి సముద్రంలోకి వేటకు వెళ్లారు. ప్రమాదవశాత్తు సూరిబాబు బోటు నుండి పడి పోయి మరణించాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిజిహెచ్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ.సత్యనారాయణ తెలిపారు.

లారీ డ్రైవర్ మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి-తాళ్లరేవు

కోటనందూరు మండలం బిళ్లనందూరుకు చెందిన ట్యాంకర్ లారీ డ్రైవర్ పెదరెడ్ల రామారావు (40) మృతదేహం సోమవారం సుంకరపాలెంలో లభ్యమయ్యింది. కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తన ట్యాంకర్ ఢీ కొనడంతో ఈ నెల 8వ తేదీ పటవల వద్ద ఒక మహిళ మతి చెందిన నేపథ్యంలో ఆమె మరణానికి తానే కారణమని అదే రోజు విషం తాగి డ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. సుంకరపాలెం ప్రాంతంలో ఒక వ్యాపార సంస్థ వద్ద సోమవారం రామారావు మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించామని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

బ్యాంకు వద్ద ఆందోళన చేస్తున్న ఖాతాదారులు

కెనరా బ్యాంక్ వద్ద ఖాతాదారుల ఆందోళన

ప్రజాశక్తి-తుని

తుని రూరల్ తేటగుంటలో కెనరా బ్యాంక్ వద్ద తాకట్టు పెట్టిన బంగారం తమకు ఇవ్వాలని స్థానిక ఖాతాదారులు సోమవారం ఆందోళన చేపట్టారు. బ్యాంకు ఎదుట బైఠాయించారు. దీంతో బ్యాంకు సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రూరల్ సిఐ జి.చెన్నకేశవరావు ఎస్ఐ, కృష్ణమాచార్యులు రంగ ప్రవేశం చేసి పరిస్థితి అదుపులోకి తెచ్చారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ కెనరా బ్యాంక్‌లో సుమారు 200 మందికి పైగా బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టామని, ఐదు నెలల క్రితం బ్యాంకు సిబ్బంది బంగారాన్ని గోల్‌మాల్ చేశారని బాధితులు తెలిపారు. అప్పట్లో బ్యాంకు ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి ఐదు నెలల్లోగా బంగారు వస్తువులను అప్పగిస్తామని హామీ ఇచ్చారని బాధితులు తెలిపారు. బ్యాంకు ఉన్నతాధికారులు ఇచ్చిన ఐదు నెలల కాలం ముగిసిపోయింది. అయినప్పటికీ తమ బంగారు వస్తువులు తమకు ఇవ్వలేదని వాపోయారు.

యానాం వార్తలు

ఎంఎల్‌ఎల ప్రమాణ స్వీకారోత్సవంలో అశోక్

ప్రజాశక్తి - యానాం

ఇటీవల కేంద్ర హోమ్ శాఖ మంత్రి, ముగ్గురు నామినేటెడ్ ఎంఎల్‌ఎలను నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు పుదుచ్చేరిలో లెఫ్టినెంట్ గవర్నర్ కైలాసనాథన్ ఆధ్వర్యంలో సోమవారం మంత్రిగా ఎ.జాన్ కుమార్, నామినేటెడ్ ఎఎల్‌ఎలుగా తిప్పైన్తన్, జిఎన్ఎస్.రాజశేఖరన్, సెల్వం వేలాయుధం ముఖ్యమంత్రి రంగసామి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ హాజరయ్యారు.

ఎల్‌ఎడి డైరెక్టర్ శక్తివేల్‌తో ఎంఎల్‌ఎ భేటీ

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ఎల్‌ఎడి డైరెక్టర్ శక్తివేలును స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సోమవారం కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలను డైరెక్టర్‌తో చర్చించారు. ఆది ద్రావిడ, ఎంఎల్ఎ నిధులు సుమారు రూ.7 కోట్లు మంజూరయ్యాయని, కానీ వాటికి ఇప్పటివరకు వర్క్ ఆర్డర్ ఇవ్వలేదని సంబంధిత ఫైలును తక్షణమే పరిశీలించి అభివద్ధి పనులు చేపట్టే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరినట్లు తెలిపారు.

బస్సు వెయ్యాలని విద్యార్థుల ఆందోళన

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

కాకినాడ ప్రభుత్వ కాలేజీలో చదువుతున్న ఉప్పాడ విద్యార్థులకు బస్సు కష్టాలు తప్పడం లేదు అద్దరిపేట నుంచి ఉప్పాడ చేరుకునేసరికి బస్సు నిండు పోవడంతో ఉప్పాడలో నిలుపుదల చేయడం లేదని విద్యార్థులు సోమవారం అద్దరిపేట కాకినాడ బస్సును నిలుపుదల చేసి ఆందోళన చేపట్టారు. ప్రతిరోజు ఉదయం వస్తున్న బస్సు కిక్కిరిసిన జనాలతో అద్దరిపేట నుండి వస్తుందని బస్సు ఖాళీ లేకపోవడంతో నిలుపుదల చెయ్యకపోవడంతో అమీనాబాద్, ఉప్పాడ, మూలపేట, కొత్తపల్లి విద్యార్థులు సరైన సమయానికి కాకినాడ చేరుకోలేకపోతున్నామని గగ్గోలు పెడుతున్నారు. ఉప్పాడ నుండి మరో ఆర్‌టిసి బస్సు కాలేజీలకు వెళ్లే సమయానికి ఏర్పాటు చేస్తే విద్యార్థులతోపాటు ఉద్యోగులు, వ్యాపారులకు కూడా అందుబాటులో ఉంటుందని విద్యార్థులు తెలిపారు. కొత్తపల్లి ఎస్ఐ వెంకటేష్, విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించి బస్సును పంపించారు. జనసేన నాయకుడు డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్ ఆర్‌టిసి డిఎంతో మాట్లాడడంతో ఆర్‌టిసి అధికారులు బస్సు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

పిజిఆర్‌ఎస్‌కు 74 అర్జీలు

ప్రజాశక్తి-పిఠాపురం, పెద్దాపురం

పట్టణంలోని స్థానిక పాడా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాడా ఎపిడి వసంత మాధవి ప్రజల నుంచి వివిధ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ అంశాలపై 74 అర్జీలు అందాయన్నారు. దీనిలో రెవెన్యూ-31, మున్సిపాలిటీ-11, పిఆర్-7, ఇతరములు25 వచ్చాయన్నారు. ఈ అర్జీలను పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం మున్సిపల్ కమిషనర్ కమిషనర్, కొత్తపల్లి తహశీల్దార్, పిఠాపురం, గొల్లప్రోలు మండలాల ఎంపిడిఒలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురం ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ శ్రీరమణి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 6 అర్జీలు అందాయి. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దారు సిహెచ్.వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో పిజిఆర్ఎస్ నిర్వహించారు.

పుష్కర కాలనీలో సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కిర్లంపూడి

బూరుగుపూడిలో 2007లో పుష్కర కాలువ నిర్మాణంలో 150 గృహాలు కూల్చేశారని, బాధితులందరికీ పుష్కర పునరావాస కాలనీ ఏర్పాటు చేసినా అక్కడి సమస్యలు పరిష్కరించలేదని సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు. సోమవారం ఆయన పుష్కర కాలనీని సందర్శించి వారి సమస్యలు తెలుకున్నారు. కిర్లంపూడి తహశీల్దారు వద్దకువెళ్లి సమస్య వివరించి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమస్యలు తక్షణం పరిష్కరించాలని ఫిర్యాదు చేశారు. ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ, అధికారులు స్పందించి బాధితులు అందరికీ న్యాయం చేయాలని కోరారు

లోకోస్ యాప్‌పై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలోని 49 మంది వెలుగు యానిమేటర్స్ లోకోస్ యాప్‌పై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని వెలుగు ఎపిఎం పి.సూర్యనారాయణ అన్నారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో మండల పరిధిలోని యానిమేటర్స్‌కు రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో మొదటి రోజు శిక్షణా తరగతులకు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి యానిమేటర్ పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకొని తమ గ్రామ పరిధిలోని డ్వాక్రా మహిళలందరికీ ఈ యాప్‌పై అవగాహన పెంచాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సిసిలు జి.శ్రీనుబాబు, ఎస్.శ్రీనివాస్, జ్ఞాన రత్నం, దుర్గ, అకౌంటెంట్ డి.సూర్య కుమారి పాల్గొన్నారు.

ఒకేషనల్ ఎలక్ట్రికల్ ఫ్యాకల్టీకి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ ఐటి కోర్సులో బోధించేందుకు గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ చి.శ్రీదేవి తెలిపారు. బి.టెక్ ఇఇఇ అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ అర్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాల, సామర్లకోట వద్ద జూలై 16వ తేదీన ఉదయం 10 గంటలకు హాజరై డెమో మరియు ఇంటర్వ్యూలో పాల్గొనాలని ఆమె సూచించారు.

కోట శ్రీనివాసరావు మృతికి సంతాపం

ప్రజాశక్తి - సామర్లకోట

సినీ నటుడు కోట శ్రీనివాసరావు మృతికి సామర్లకోట సకల కళా సమాఖ్య, ఆర్కెస్ట్రా ఆర్టిస్ట్స్ అసోసియేషన్ సంతాపం తెలిపాయి. సోమవారం అసోసియేషన్ అధ్యక్షులు బడుగు సీతారామ రాజు, గిడుతూరి శ్రీనివాస్ మాట్లాడుతూ సామర్లకోట ఆర్టిస్టులతో కోటకు మంచి స్నేహ సంభంధాలు ఉన్నాయన్నారు. కోట మృతి సినీ రంగానికి తీరని లోటన్నారు.

బాలల చట్టాలపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - సామర్లకోట

బాలల చట్టాలపై అవగాహన కల్పించాలని ఐసిడిఎస్ పిఒ జి.ఉష సూచించారు. స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో సోమవారం వార్డు స్థాయి బాలల సంక్షేమం, పరిరక్షణ కమిటీ అధికారులకు మండల స్థాయిలో బాలల పరిరక్షణ, బాలల చట్టాలపై శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ మాట్లాడారు. బాల్య వివాహాలను నిర్మూలించాల్సిన బాధ్యత వార్డు స్థాయి కమిటీ అధికారులందరికీ ఉందని తెలిపారు. ఈ బాల్యవివాహాలు సామాజిక రుగ్మత కాబట్టి బాల్య వివాహాల గురించి విస్తతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎవరైనా బాల్య వివాహాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలతో పాటు ప్రభుత్వం నుంచి పొందే అన్ని పథకాలూ రద్దు చేస్తామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్య మాట్లాడుతూ బాలల హక్కులు మరియు రక్షణకు కషి చేయాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు, బి.దుర్గా రాణి, సిఐ ఎ.కృష్ణభగవాన్, బి.శ్రీనివాసరావు, ఉమాదేవి, ఎండీ సుల్తాన్ బీబీ, కుమారి, లక్ష్మి పాల్గొన్నారు.

పురుగు మందు ఏజెన్సీలపై దాడులు

ప్రజాశక్తి-గొల్లప్రోలు

పట్టణంలో ఎరువులు పురుగు మందులు షాపులపై విజిలెన్స్, వ్యవసాయ శాఖ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. పురుగు మందులు, విత్తనాల షాపులపై ఆకస్మిక తనిఖీల్లో భాగంగా మండలంలో పురుగు మందులు ఎరువులు షాపులపై తనిఖీలు చేపట్టారు. డీలర్ శ్రీకష్ణ ఏజెన్సీస్‌లో నాణ్యతాపరమైన అంశాలు స్టాక్ వివరాల లభ్యత స్టాక్ రిజిస్టర్లు, ఇన్‌వాయిస్‌ల లైసెన్స్ కాపీలు తనిఖీ చేశారు. రికార్డులు సక్రమంగా ఉన్నట్లుగా అధికారులు వెల్లడించారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ అధికారి శివరామకృష్ణ, ముమ్మిడివరం వ్యవసాయ సహాయ సంచాలకులు ఎంఎం.షంషీ, సిహెచ్.సత్యనారాయణ, కెవివి.సత్యనారాయణ పాల్గొన్నారు.

అభ్యుదయవాది నాగేశ్వరరావు మృతి

ప్రజాశక్తి-కాకినాడ

ఉపాధ్యాయ ఉద్యమ నేత, జన విజ్ఞాన వేదిక నాయకుడు, సిపిఎం మాజీ కార్పొరేటర్ గోళ్లమూడి నాగేశ్వరరావు (84) సోమవారం 49వ డివిజన్ నేతాజీ వీధిలో ఆయన స్వగృహంలో మరణించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, జిల్లా కమిటీ సభ్యులు దువ్వా శేషబాబ్జి, జి.బేబీరాణి, మోర్త రాజశేఖర్, సిహెచ్. రమణి, సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, నగర కమిటీ సభ్యులు కె.సత్తిరాజు, మలకా వెంకటరమణ, నాగాబత్తుల సూర్యనారాయణ, రూరల్ కన్వీనర్ టి.నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు టి.రాజా, సిహెచ్.అజయ్, సిహెచ్.విజయ్ కుమార్, పి.రామకృష్ణ తదితరులు గోళ్ళమూడి నాగేశ్వరరావు భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నాగేశ్వరరావు 2005లో కార్పొరేటర్‌గా ఎనలేని సేవలు చేసారని కొనియాడారు. 2008లో సుందరయ్య భవన్ నిర్మాణ కమిటీ కన్వీనర్‌గా విశేషమైన కృషి చేసారన్నారు. అభ్యుదయ వాదిగా జీవించిన నాగేశ్వరరావు ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక జెఎసి ఉద్యమాలకు అండగా నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంస్మరణ సభలో ఆచంట రామారాయుడు, బూరిగ ఆశీర్వాదం, మూర్తి, యుటిఎఫ్ నేతలు జి.ప్రభాకరవర్మ, టి.రవి చక్రవర్తి, కెవివి నగేష్, సిహెచ్.వెంకట రమణ, జెవివి నాయకులు కెఎంఎంఆర్ ప్రసాద్, జిఎస్ వర్మ, పెన్షనర్ల సంఘం నాయకులు యు.సత్యనారాయణ, అంబేద్కర్ ఉద్యమ నేత అయితాబత్తుల రామేశ్వరరావు తదితరులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాకినాడ ఐ బ్యాంక్‌కు నాగేశ్వరరావు నేత్రాలను దానం చేశారు.

నాగేశ్వరరావుకు నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నేతలు

పిఎఐపై కార్యదర్శులకు అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలో ప్రతి పంచాయతీ పరిధిలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజా సమస్యలు, గ్రామ సమస్యలు గుర్తించేందుకు చేపట్టిన పంచాయితీ అడ్వాన్స్ ఇండెక్స్ నమోదు (పిఎఐ) ప్రక్రియపై పంచాయతీ కార్యదర్శులు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని ఎంపిడిఒ డి.శ్రీలలిత అన్నారు. సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పిఎఐపై పంచాయతీల కార్యదర్శులతో నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి పంచాయతీ పరిధిలో తాగునీరు, వైద్య సదుపాయం, రోడ్లు, డ్రైన్లు, విద్యాలయ సదుపాయాలు, కమ్యూనిటీ భవనాలు, ఇంటి స్థలాలు, అందరికీ ఇల్లు వంటి సదుపాయాలు కల్పించడం ద్వారా గ్రామ పురోభివద్ధికి ఈ సర్వే ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ జివి.శేఖర్ రెడ్డి, కార్యాలయ ఎఒ ఎం.సత్యనారాయణమూర్తి, పంచాయతీల కార్యదర్శులు బి.బుల్లి వెంకటరమణ, ఎంపిడిఒ కె.షావలి, వి.సత్య శిరీష, డి.ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులతో మాట్లాడుతున్న సిపిఐ నాయకుడు మధు

కార్మికులకు బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - సామర్లకోట

హమాలీ, ఆటో కార్మికులకు సమగ్ర సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రైల్వే గూడ్స్ యార్డ్‌లో రైల్వే హమాలీ కార్మికులు సమావేశం సాయిబాబా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు కోసం ఎఐటియుసి ఆధ్వర్యంలో పలు ధపాలుగా అందోళన ర్వహించిందని మధు గుర్తు చేశారు. ఇప్పటకే ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రాలు కూడా ఇచ్చామన్నారు. స్మార్ట్ మీటర్ల రద్దు కోసం వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన ఉద్యమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, పట్టణ కార్యదర్శి పి.సత్యనారాయణ, గద్దె వెంకటేశ్వరరావు, రామకృష్ణ, కిషోర్ పాల్గొన్నారు.

అగ్నిమాపక అధికారిగా అనిల్ కుమార్

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక అగ్నిమాపక అధికారిగా చెల్లె అనిల్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూను పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ కోనసీమ జిల్లా రాజోలు నుంచి సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడకు వచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు ఎస్‌విఎస్.అప్పలరాజు, మారిశెట్టి భద్రం పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను సోమవారం మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ మున్సిపల్ కౌన్సిలర్లు, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన 13వ వార్డులో మంచినీటి సరఫరా పైపులైను నిర్మాణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. 10వ వార్డులో చేపట్టిన మంచినీటి బోర్ నిర్మాణం, పార్కు అభివద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ పివి.సుధాకర్, మున్సిపల్ కౌన్సిలర్లు ఆరెళ్ల వీరరాఘవ, కొట్టి పవన్ కుమార్, త్సలికి సత్య భాస్కరరావు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలో గ్రామాలకు కొత్త విద్యుత్ లైన్లు నిర్మాణంలో భాగంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పెద్దాపురం ఇఇ ప్రభాకర్, గొల్లప్రోలు ఎఇ రామచంద్రరావు తెలిపారు. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు చేబ్రోలు సబ్ స్టేషన్ పరిధిలోని దుర్గాడ, మరియు వ్యవసాయ సర్వీసులకు సరఫరా నిలిపివేస్తామని తెలిపారు.

మహిళలు నాయకులుగా ఎదగాలి

ప్రజాశక్తి - సామర్లకోట

మహిళలు ప్రతిభావంతమైన నాయకులుగా ఎదగాలని విస్తరణ శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ కెఎన్‌వి.ప్రసాదరావు అన్నారు. పరిపాలనలో మహిళల పాత్ర, భాగస్వామ్యం పెరగాలనే లక్ష్యంతో ఉమ్మడి జిల్లాలోని మహిళా ఎంపిపిలు, జెడ్‌పిటిసి సభ్యులకు సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రంలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. 'మార్పు ద్వారా విజేతలు' పేరిట మహిళా ప్రజాప్రతినిధులకు నిర్వహణ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, విధులు, బాధ్యతలు, భావవ్యక్తీకరణ వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. మహిళా ప్రజాప్రతినిధులు ప్రభావంతమైన నాయకులుగా ఎదిగినప్పుడే ప్రభుత్వం ఆశించిన సమ్మిళిత వద్ధి సాధ్యమని ఆయన అన్నారు. ఈ శిక్షణతో నైపుణ్యాలు మెరుగు పర్చుకోవాలని ప్రిన్సిపల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రమణ, డిడిఒ శ్రీనివాసరావు, ఎంపిడిఒ శర్మ, సుశీల పాల్గొన్నారు.

నేడు జగ్గంపేటకు మంత్రి నారాయణ రాక

ప్రజాశక్తి - జగ్గంపేట

నేడు మండల కేంద్రమైన జగ్గంపేటలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు పురపాలకశాఖ మంత్రి నారాయణ రానున్నారని ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ తెలిపారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో టిడిపి ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం పార్టీ కార్యాలయానికి చేరుకుంటారన్నారు. ఇక్కడ నుంచి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌విఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకవిల్లి రాజు, వేములకొండ జోగారావు, నండ్ల చిరంజీవి, పీల మహేష్, గెద్దాడ సత్యవేణి, దేగల సత్తిబాబు, వైభోగుల కొండబాబు పాల్గొన్నారు.

17న బిసి సంక్షేమ సంఘం మహాసభ

ప్రజాశక్తి-కాకినాడ

జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ మహాసభ ఈ నెల 17న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్టు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుండల సాయి కుమార్ యాదవ్ తెలిపారు. సోమవారం ఆయన స్వగృహంలో మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు వియ్యపు అప్పలస్వామి, పంచకట్ల రామకృష్ణ, మరుకుర్తి వీర గంగాధర్, చీపురుపల్లి రాఘవ పాల్గొన్నారు.

ఏలేశ్వరంలో సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ సత్యప్రభ

పలుచోట్ల సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాశక్తి-ఏలేశ్వరం, పెద్దాపురం

ఎర్రవరంలో బస ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. గ్రామంలో మహిళలు ఎంఎల్ఎకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, మండల టిడిపి అధ్యక్షుడు సూతి బూరయ్య, టిడిపి నాయకులు బొదిరెడ్డి గోపి, జ్యోతుల పెదబాబు, తోట వెంకటేశ్వరరావు, బద్ది రామారావు, ఎస్‌జివి.సుబ్బరాజు, మైరాల కనకారావు, సూతి ప్రభాకర్, ఓనం మంగా, దనేకుల సత్యనారాయణ ఉన్నారు.

పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప వడ్లమూరులో దేవళ్ల సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. టిడిపి మండల అధ్యక్షుడు మొయిళ్ల కృష్ణమూర్తి, ఆదినారాయణమూర్తి, పచ్చిపాల సతీష్, ఎలిశెట్టి నాని, తోట రామకష్ణ, జల్దాని సుబ్రహ్మణ్యం, రేలంగి వెంకటరావు, నూనె రామారావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 770/2024
O.S. No. 19/2020
Between:
Adapa Adinarayana Murthy, S/o. Brahmadevudu, Hindu, aged 35 years, resident of Vanapalli, Kothapeta Mandal, Kothapeta JCJC.
...Petitioner/ Plaintiff
AND
Maddi Kejiya, W/o. Vara Prasad, Hindu aged 41 years, Property, R/o. D.No. 29-21-1/1, Lakshmivarapu peta, Rajamahendravaram, Rajamahendravaram JCJC.
...Respondent/ Defendant
పై నెంబరు పిటిషనులో రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 21-7-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషనులో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషనును మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి 14-7-2025 కవి హనుమంతరావు అడ్వకేట్, రాజమండ్రి

NOTICE
Under the instructions of my client i.e., The Branch Manager, Tata Capital Housing Finance limited, Door No. 86-1-9, Second Floor, B-Square, opposite to Ravindra Bharathi School, J. N. Road, Rajamahendravaram, I hereby issue the following notice to the public in General.
1. Sri. Nagaraboyina Chanti, S/o. Simhachalam, approached by client for loan on his Property covered by Settlement Deed dated 22-01-2025 Registered as document No.430/2025, in the office of SRO., Kadiyam.
2. My client verified the documents and willing to sanction loan Sri. Nagaraboyina Chanti, on his property covered by the above Settlement Deed.
3. If anybody got any attachments, injunctions, or objections for sanction of loan on the property covered by the above Settlement Deed to Sri. Nagaraboyina Chanti, they may inform them to my client or to me within seven days from the date of issue of this notice, failing which my client will treat the property as free hold and of proceed further for sanction of loan to Nagaraboyina Chanti.
4. Schedule of Property:
East Godavari District, Kadiyam Sub-Registry, Rajamahendravaram Rural Mandalam, Morampudi Revenue Measurement area Satellite City Gram Panchayath area, Survey No.11/2 in it site consisting of 72.53 Sq.yards, along with ground and first floor (G+1) Building bearing door No.106-3-1079, bounded by :
EAST: House of Bhukailash - 19.4 ft. WEST: Road - 19.4 ft. NORTH: House belongs to B. Raju - 34.0 ft, SOUTH: House of T. Manga - 34.0 ft.
Within the above boundaries site consisting of 72.53 Sq.yards or 60.64 Sq. meters, along with Ground and First Floor (G+1) Building bearing door No.106-3-1079, with Electrical Service connection No. 143380630 9016930, etc., along with all usual easement rights.
D.V.KRISHNA RAO
Advocate, Flat No.102, D.No. 25-1-45, Kambala cheruvu Rajahmundry
Dt.14-7-2025 Rajahmundry
Cell: 9490178358

నవీన్‌ను కలిసిన వెంకట్

జగ్గంపేట : మల్లేపల్లి సొసైటీ చైర్మన్ దిడ్డి వెంకట రాజు సోమవారం టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌ను పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్ వెంకటరాజుకు శుభాకాంక్షలు తెలిపారు. మల్లేపల్లి సొసైటీని అభివద్ధి పథంలో నడిపిస్తూ రైతులకు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. వెలిది సుబ్రహ్మణ్యం, ఐ.గురునాయుడు, ఉప్పలపాడు సర్పంచ్ అడబాల రామాంజనేయులు, ఎస్‌విఎస్.అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, టి.భద్రరావు, టి.ప్రకాష్, చింతపల్లి వీరభద్రరావు, కాటేపల్లి భద్రం, తలాడి బాబూరావు, దిడి అయ్యప్ప పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పడిపోయినది
అల్లవరం మండలం, ఓడలరేవు గ్రామానికి చెందిన మల్లాడి భాస్కరరావు, S/o. మల్లాడి సూర్య సత్య కుమార స్వామి కి చెందిన K8542309 నెంబరు కల పాస్‌పోర్ట్ పడిపోయినది. జిరాక్స్ నిమిత్తము 5 జులై 2025న ఓడలరేవులోని మా ఇంటి నుండి బెండమూర్లంక వచ్చుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. దొరికినవారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.
అడ్రస్:
మల్లాడి భాస్కరరావు,
S/o. మల్లాడి సూర్య సత్య కుమార స్వామి,
గ్రామపంచాయతీ రోడ్డు, ఓడలరేవు,
అల్లవరం మండలం- 533210,
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,
సెల్:9949954239

మహారాజశ్రీ A.J.F.C.M కోర్టువారి దివ్య సముఖమునకు అమలాపురం
O.S.No.334/2022
Between:
నడింపల్లి హరికృష్ణంరాజు ...వాది
మరియు
నడింపల్లి వెంకటపతిరాజు ...ప్రతివాది
పేపరు ప్రకటన
ప్రతివాది. Nadimpalli Venkatapathi Raju, S/o.Narayana Raju, Hindu, age 82 years, Komaragiripatnam, Allavaram Mandal, Dr.B.R.Ambedkar Konaseema Dist.
పై నెంబరు దావాలో O.S.No.334/2022 లో ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీకు అమలు జరిగియుండలేదు. శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ప్రతివాది అయిన మీకు పేపరు ప్రకటన మేయమని ఆర్డరు పాస్ చేసినారు. వాయిదా 17-07-2025వ తేదీన వాయిదా అయి వున్నది. ప్రతివాది అయిన మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారు ద్వారా గాని వాయిదా రోజున శ్రీ కోర్టు నందు హాజరు కావలెను. లేనిచో పరోక్షముగా తీర్మానితులు అవుదురు.
వాయిదా: ది.17-07-2025న ఉదయం గం॥ 10.30 ని॥లకు
శ్రీ కె.మల్లపరాజు
అమలాపురం శ్రీ కె.ఎస్.శ్రీరామ్
ది.13-7-2025 అడ్వకేట్స్, అమలాపురం

BEFORE THE HONOURBLE A.P. CO-OPERATIVE TRIBUNAL VIJAYAWADA
MP No. 171 of 2024
IN
O.P. No. 4 of 2019
Between:
The Jayalakshmi Mutually Aided Multi purpose Co-Operative Mutually Society Limited (Regd. No. AMC/E.G.Dt.) DCO/ 99/4, rep.by Vice-Chairman Polaki Venkata Ramana Murthy, Son of lat Manmadha Rao, Aged about 64 years, Vice- Chairman, D.No.9-54/3, Sri Lakshmi Complex, Sarpavaram Junction, Kakinada-5
.... Petitioner
And
1) Kala Usha Devi,
2) Chavali Sai Sridevi ....Respondents
To
Kala Usha Devi, (1st Respondent) Wife of late Kala Bharatha Sastry, Aged about 67 years, House Wife, Resident of D. No. 4-56, Nagarjuna Colony, Valasapakala, Kakinada, East Godavari District-533005.
Please take notice that the above petition (final Decree petition) for recovery of the amount and Honorable Tribunal ordered Notice to you and posted the case to 05-08-2025 for your appearance. So you are hereby to appear before the above Hon'ble Tribunal On 05-08-2025 at 10.30 a.m. in person or through your Advocate in the above petition, failing which the matter will be decided in your absence.
(By order of the Hon'ble Tribunal)
Date of Adjournment: 05-08-2025
T. Anjaneyulu,
Advocate, Vijayawada.

మహారాజశ్రీ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, విజయవాడ వారి ముందు
F.A. No. 637/2024
Dudala venkata Rao & Another
.... Appellants
And
Geddam Prasada Rao & others
.... Respondents
1) Alturima Infra Private Ltd., Rep by its Chairman & M.D. Sri Maddireddy Yesubabu Naidu, D.No.4-1209/75, Marthanda Nagar, New Hafizpet, Mlyapur, Hyderabad.
2) Alturima Infra Private Ltd., Rep by its Chairman & M.D. Sri Maddireddy Yesubabu Naidu, D.No. 73-12-4, 1st Floor, Prem Towers, Near Municipal School, Narayanapuram, Rajahmundry.
3) Maddireddy Yesubabu Naidu, S/o Maddireddy Veeraju, D.No. 73-12-4, 1st Floor, Prem Towers, Near Municipal School, Narayana puram, Rajahmundry.
4) Suramudi Satyanarayana S/o venkayya, D.No. 1-6, Main Road, Navav peta-533232, East Godavari Dist. A.P.
5) Surampudi Swamy Narayana, S/o Late S. Satyanarayana, D.No.1-6, Main Road, Navavpeta - 533232, East Godvari Dist, A.P.
6) Madireddy Adi Lakshmi, W/o Yesubabu Naidu, D.No. 73-12-03/4/101, Harinya Plaza, Burugu Chettu Street, Narayana puram, Rajahmundry Urban, East Godavari District, A.P. - 533103.
పై నెంబరు అప్పీల్ ప్రతివాదులైన నెంబర్ R2, R3, R4, R5, R8 & R9 పై రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, విజయవాడ వారి ఎదుట హాజరు నిమిత్తం ది. 7-8-2025నకు వాయిదా అయివున్నది. కావున పై ప్రతివాదులైన నెంబర్ R2, R3, R4, R5, R8 & R9 ది. 07-08-2025న ఉదయం 10-15 గం.లకు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై ఆక్షేపణలున్న తెలుపు కొనవలయును. లేనియెడల దావాలు పై పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయుట మైనది.
(శ్రీ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, విజయవాడ ఉత్తర్వులననుసరించి)
డి.సత్యశివదర్శన్, అడ్వకేట్,
ఆర్‌కె.ఎన్‌క్లేవ్, శ్యామ్‌నగర్, లబ్బీపేట,
విజయవాడ. ఫోన్ : 9432020748